
బలగం
BALAGAM TV
BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com
హైదరాబాద్ శనివారం 31 మే 2025 | www.balagamtv.com | పేజీలు 4

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి జిల్లాల ప్రతినిధుల ఎంపిక

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రం నలుమూలలా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో వివిధ వేడుకల్లో పాల్గొననున్నారు. అధేవిధంగా, జిల్లాల్లో జరిగే వేడుకల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మొత్తం 32 జిల్లాలకూ మంత్రులు, సలహాదారులు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులను ప్రతినిధులుగా నియమించింది. వీరు ఆయా జిల్లాల్లో జరిగే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. వేడుకల సందర్భంగా ప్రతి జిల్లాలో ముందుగా తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరులకు నివాళులు అర్పించనున్నారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుంది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేలా ప్రభుత్వం సూచనలు జారీ చేసింది. ఇక జిల్లాల వారీగా ఎవరు ఏ ప్రాంతాల్లో ప్రతినిధులుగా హాజరవుతారన్న వివరాలను ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వుల రూపంలో విడుదల చేసింది.

## పొగాకును వీడండి
# ఆరోగ్యాన్ని కాపాడుకోండి




- పొగాకు వల్ల గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులు
- ఆరోగ్యవంతమైన రేపటి కోసం యువత తప్పకుండా పొగాకు వదలాలి
- పిల్లలను పొగాకు పరిశ్రమ ప్రభావం నుండి రక్షించాలి
- నేడు ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచవ్యాప్తంగా “ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవం” జరుపుకుంటారు. ఈ రోజును ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987లో ప్రవేశపెట్టింది. దీని ముఖ్య ఉద్దేశం పొగాకు వాడకానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కలిగించడం, పొగాకు కారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలను గుర్తించి వాటిని నివారించడంపై దృష్టి పెట్టడం.

**ఈ సంవత్సరం థీమ్ (2025)**

“ప్రకాశవంతమైన ఉత్పత్తులు – చీకటి ఉద్దేశాలు: ఆకర్షణ వెనుక ఉన్న వాస్తవాలను బయటపెట్టడం” ఈ థీమ్ ద్వారా రంగు రంగుల ప్యాకింగ్, వాసనలతో ఆకట్టుకునే పొగాకు ఉత్పత్తులు యువతను ఎలా మభ్యపెడుతున్నాయో ప్రజలకు తెలియజేస్తుంది.

**పొగాకు వల్ల జరిగే ప్రమాదాలు**

పొగాకు వాడకం వల్ల గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక సమస్యలు వస్తున్నాయి. అంతేకాక, పాసివ్ స్మోకింగ్ (రెండవ హస్త ధూమపానం) వల్ల కూడ ఇతరులకు ప్రమాదం కలుగుతోంది.

పొగాకు పొగ నేరుగా ఊపిరితిత్తులను దెబ్బతీస్తుంది. యువత యొక్క ఊపిరితిత్తులు ఇంకా అభివృద్ధి చెందుతున్నందున పొగాకు వాడకంతో శాశ్వత నష్టం కలిగే అవకాశం ఉంది. కేన్సర్, గుండె జబ్బులు వలన జీవితహానిని నివారించేందుకు పొగాకు వాడకం మూలంగా నోరు, గొంతు, ఊపిరితిత్తుల కేన్సర్, గుండెజబ్బులు, స్ట్రోక్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. నికోటిన్ అత్యంత వ్యసనదాయక పదార్థం. చిన్న వయస్సులో ప్రారంభిస్తే మానసిక ఆరోగ్య సమస్యలు (ఆందోళన, డిప్రెషన్) రావచ్చు. తాగుబాటు ఖర్చుతో చదువు, అభిరుచులు, భవిష్యత్ అవసరాలు దెబ్బతింటాయి. పొగాకు మానడం ఆర్థికపరంగా ఉపయోగకరంగా ఉంటుంది. పొగాకు వల్ల పళ్ళ పాడవడం, నోటి దుర్వాసన, ముదురు చర్మం, ముడతలు వంటి సమస్యలు వస్తాయి. మానడం ద్వారా ఆకృతి మెరుగవుతుంది. పొగాకు శ్వాసకోశ సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. యువత దీనిని మానితే అధిక శక్తితో ఆటల్లో మరియు శారీరక పనుల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. పొగాకు వల్ల రోగనిరోధక వ్యవస్థ బలహీనమవుతుంది. మానిన వారు త్వరగా కోలుకునే శక్తిని పొందుతారు. సెకండ్‌హ్యాండ్ స్మోక్ వల్ల స్నేహితులు, కుటుంబ సభ్యులు కూడా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. మానడం ద్వారా వారిని కాపాడవచ్చు. పొగాకు వాడకాన్ని వదిలే నిర్ణయం ద్వారా యువత తమ భవిష్యత్తును స్వయంగా నియంత్రించవచ్చు. ఆరోగ్యవంతమైన, స్వచ్ఛమైన సమాజ నిర్మాణానికి వారు మార్గదర్శకులవుతారు.

ఈ కథనంలో పేర్కొన్న సమాచారం సాధారణ ఆరోగ్య సమాచారమేగాని, వైద్య సలహా కాదు. మరింత సమాచారం కోసం డాక్టర్‌ను సంప్రదించండి.

**పొగాకు వల్ల కలిగే ముప్పులు:**

ఊపిరితిత్తుల క్యాన్సర్, మౌత్ క్యాన్సర్
గుండె సంబంధిత వ్యాధులు
ఊపిరి సంబంధిత సమస్యలు (ఆస్తమా, సీఓపీడీ)
నోటి దుర్వాసన, పళ్ళ నలుపు, దంత సమస్యలు
రెండవ హస్త పొగతాగేవారికి (పాసివ్ స్మోకింగ్) కూడా ముప్పు

**కర్తవ్యము:**

పొగాకు అలవాటు ఉన్నవారు మానుకోవాలి.
పిల్లలకు పొగాకు ప్రమాదాలపై అవగాహన కల్పించాలి.
ప్రజలంతా కలిసి పొగాకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి.
ప్రభుత్వాలు కఠిన చట్టాలు అమలు చేయాలి.

**మంచి మార్గాలు:**

నికోటిన్ రీప్లేస్మెంట్ థెరపీ
సలహా కేంద్రాల సహాయం
ధైర్యం, మానసిక బలంతో మానేయడం
యోగా, ధ్యానం, ఆరోగ్యకరమైన అలవాట్లతో మార్పు

డబ్ల్యూహెచ్ఓ ప్రకారం, యువతను లక్ష్యంగా చేసుకుని పొగాకు కంపెనీలు తమ వ్యాపారాన్ని విస్తరిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. సోషియల్ మీడియా, సినిమాలు, గేమ్స్ ద్వారా పిల్లల్లో పొగాకు పట్ల ఆకర్షణ పెరుగుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఆపరేషన్ సిందూర్ ముగియలేదు

- మన స్వదేశీ ఆయుధాల సత్తా ఏమిటో ప్రపంచం చూసింది’
- బ్రహ్మోస్ క్షిపణి శత్రుదేశంలోకి వెళ్లి కలకలం రేపింది
- ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రధాన మంత్రి మోదీ



**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ స్వదేశీ ఆయుధాల సత్తా ఏంటో ప్రపంచానికి చాటిచెప్పిందని చెఆబీప్పరు. భారత ఆడబిడ్డల సిందూర్ శక్తి ఏంటో ప్రపంచం చూసిందన్నారు. ప్రతి ఉగ్రదాడికి తగిన రీతిలో సమాధానం ఇవ్వడమే భారత సూత్రమన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పర్యటించిన ప్రధాని రూ.47,600 కోట్ల రూపాయలు విలువైన 15 మెగా అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు.


“బ్రహ్మోస్ క్షిపణి శత్రుదేశంలోకి వెళ్లి కలకలం రేపింది,” అని ఆయన అన్నారు. పాకిస్తాన్ పతాకంపడేలా భారత సైన్యం వారిపై నిఖార్సైన దాడులు చేసింది అని ప్రధాని స్పష్టం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు ప్రతిస్పందనగా ఈ ఆపరేషన్ ప్రారంభమైందని తెలిపారు. “ఆపరేషన్ సింధూరం ఇంకా ముగియలేదు. ఇది ‘మేక్ ఇన్ ఇండియా’కి నిదర్శనంగా నిలిచింది. మన స్వదేశీ ఆయుధశక్తి ద్వారా ప్రపంచానికి భారత సామర్థ్యాన్ని చూపించాము. భారత సైన్యం పాక్‌లోని ఉగ్రవాద కేంద్రాలను వందల మైళ్ల దూరంలోనే ధ్వంసం చేసింది,” అని మోదీ వ్యాఖ్యానించారు.

“భారత సైన్యం బలాన్ని చూసి పాకిస్తాన్ లొంగిపోయి యుద్ధం ఆపమని వేడుకుంది. అణు బాంబుల బెదిరింపులతో భారతదేశం భయపడదనీ, అలాంటి బెదిరింపులను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోదని” ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అంతేకాదు, “పాకిస్తాన్ ప్రభుత్వ యంత్రాంగం మరియు ఉగ్రవాదులకు మద్దతిచ్చే సంస్థలు ఇక పని చేయవు,” అని ఆయన హెచ్చరించారు. “ఉగ్రవాదానికి భారత్ సమాధానం చెబుతుంది. సమయం, స్థలం, విధానాన్ని మన భద్రతా బలగాలే నిర్ణయిస్తాయి,” అని ప్రధాని మోదీ తేల్చిచెప్పారు.

ఆత్మనిర్భర్ భారత్ సంకల్పమే మనకు పెద్ద బలంగా మారిందని అన్నారు. రక్షణ రంగంలోని పెద్ద పెద్ద సంస్థలు యూపీ నుంచి వస్తున్నాయని, అమేథిలో ఏకే-203 రైఫిల్ తయారీ ప్రారంభమైందని తెలిపారు. అణ్వాయుధాల బెదిరింపులకు భారత్ భయపడదని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన రీతిలో సమాధానం ఇవ్వడమే భారత సూత్రమని ప్రధాని చెప్పారు. దానికి ఎప్పుడు, ఎలా, ఎక్కడ దాడి చేయాలో సైన్యమే నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు.

అంతకుముందు పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన శుభం ద్వివేది కుటుంబాన్ని ప్రధాని మోదీ పరామర్శించారు. బిహార్ పర్యటన ముగించుకొని కాన్పూర్ చేరుకున్న ఆయన స్థానిక చఖేరీ విమానాశ్రయంలో బాధిత కుటుంబాన్ని కలిసి ఓదార్చారు.

## 2023 ఉత్తమ చిత్రంగా బలగం



- గత పదేళ్ల (2014-2023) ఉత్తమ చిత్రాల జాబితా విడుదల
- ఏడాదికి మూడు చిత్రాలు ఎంపిక
- నందమూరి బాలకృష్ణకు ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు
- విజయ్ దేవరకొండకు కాంతారావు ఫిల్మ్ అవార్డు:
- మణిరత్నంకు పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు:
- యండమూరి వీరేంద్రనాథ్‌కు రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు:

వివరాలు 4వ పేజీలో

## గొలుసుకట్టు చెరువులతోనే వరదను ఎదుర్కోగలం



- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
- మాన్సూన్ -2025కు సర్వసన్నద్ధతపై సదస్సు

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

గొలుసుకట్టు చెరువులతోనే వరద ముప్పును ఎదుర్కోగలమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. వర్షపు నీరు వరద కాలువల ద్వారా నేరుగా చెరువులోకి చేరేలా ఏర్పాట్లు చేయాల్సినవసరం ఉందన్నారు. నగరీకరణలో చెరువులు, నాలాలు కబ్జాలకు గురి కావడంతో నగరాలు తరచూ ముంపునకు గురౌతున్నాయని అన్నారు. వర్షాకాలం ప్రమాదాలను అంచనా వేయడం వాటిని తగ్గించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జాతీయ, రాష్ట్ర స్థాయి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగాలు మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల అబివృద్ధి సంస్థలో ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సులో శుక్రవారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడారు.

నగరాల్లో చెరువులు కనుమరుగయ్యాయని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో 61 శాతం చెరువులు కనిపించని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ నిర్ధారించిందన్నారు. ఉన్న 39 శాతం చెరువులను కాపాడుకోకపోతే అప్పుడు సంభవించే ప్రకృతి వైపరీత్యాలను అంచనా వేయడం ఎవరి తరం కాదన్నారు. ఇటీవల బెంగళూరు, ముంబై, ఢిల్లీ వరదలు చెరువులు, నాలాల పరిరక్షణ ఆవశ్యకతను గుర్తు చేస్తున్నాయి. ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న చెరువు మీటరు లోతు నీటిని అంచనా వేస్తే 4 మిలియన్ లీటర్ల నీటిని నిలువ ఉంచుతుందన్నారు. ఈ లెక్కన పదులు, వందల ఎకరాల

మిగితా 2వ పేజీలో

## యువతిపై లైంగికదాడి
### ఫొటోలు, వీడియోలు తీసి రూ.కోటి ఇవ్వాలని బ్లాక్ మెయిల్
### బంజారాహిల్స్‌లో 2023లో ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి..

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

మత్తుమందు ఇచ్చి మహిళపై లైంగికదాడికి పాల్పడటంతో పాటు బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెం 7లో నివాసం ఉంటున్న మహేంద్ర వర్ధన్ అనే వ్యక్తికి 2023 ఫిబ్రవరిలో 24 ఏండ్ల యువతితో పరిచయం ఏర్పడింది. కొన్నాళ్లపాటు ఇరువురు ఫోన్‌లో మాట్లాడుకునేవారు. ఈ క్రమంలో అదే ఏడాది ఆగస్టు 15న మహేంద్రవర్ధన్ తన నివాసానికి యువతిని భోజనానికి ఆహ్వానించాడు. ఇంటికి వచ్చిన ఆమెను మాటల్లో పెట్టి మత్తుమందు ఇచ్చి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ దారుణాన్నంతా ఫోన్‌లో రికార్డు చేసుకున్నాడు. మరుసటి రోజు ఉదయం నిద్రలేచిన యువతికి వాటిని చూపించి బెదిరింపులకు పాల్పడ్డాడు. తనకు రూ.20 లక్షలు ఇవ్వాలని, లేదంటే ఆ ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించాడు. భయపడిన యువతి అతను అడిగిన మొత్తాన్ని చెల్లించింది. అయితే కొన్నాళ్లుగా మహేంద్రవర్ధన్ బాధితురాలిని ఇలా బెదిరించడం అడిగినంత తీసుకోవడం చేస్తున్నాడు. తాజాగా ఏకంగా కోటి రూపాయలు ఇవ్వాలని యువతిని డిమాండ్ చేశాడు. అంత మొత్తం ఇవ్వలేనని ఆమె వేడుకున్నా.. ఫొటోలు, వీడియోలు నెట్‌లో పెడతానని నిరంతరం బెదిరించాడు. దాంతో బాధితురాలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడని తెలిసింది.

## ఒకే షిఫ్ట్‌లో నీట్ పీజీ పరీక్ష

- సుప్రీంకోర్టు ఆదేశం

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

నీట్ పీజీ 25 ప్రవేశ పరీక్ష విషయంలో సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15 న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డు ( ఎన్ఈబీ) ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వచ్చాయి. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం వల్ల ప్రశ్నల క్లిష్టత స్థాయి మారి కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఎన్ఈబీ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమైంది. అందుకే దానిని ఒకే విడతలో నిర్వహించేలా బోర్డ్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీం లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ కోసం కేంద్రాలు ,సమయం సరిపోదంటూ ఎన్ఈబీ వినిపించిన వాదనను సుప్రీం తోసిపుచ్చింది. జూన్ 15న పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లు చేసేందుకు తగిన సమయం ఉందని వ్యాఖ్యానించింది.

## షాద్‌నగర్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

- ఓ దాబాలో ఓపీఎం 632 గ్రాములు, కేజీ గంజాయి, 1.5 కేజీల హెరాయిన్, 2.8 కేజీల పప్పీ స్ట్రా స్వాధీనం
- ఒకరి అరెస్టు, రిమాండ్
- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి




**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**


రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని టోల్ ప్లాజా సమీపంలో రూ.3 కోట్ల విలువైన మాదకద్రవ్యాలను పోలీసులు పట్టుకోవడం సంచలనం రేకెత్తించింది. రాయికల్ టోల్‌గేట్ సమీపంలోని ఓ మార్వాడీ దాబాలో ఓ వ్యక్తి మాదకద్రవ్యాలను అమ్ముతున్నాడన్న విశ్వసనీయ సమాచారంతో షాద్‌నగర్, శంషాబాద్ ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో మాదకద్రవ్యాల అమ్మకాల గుట్టు రట్టయింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ కమిషనరేట్‌లో సీపీ అవినాష్ మహంతి మీడియాకు శుక్రవారం వెల్లడించారు.

రాజస్థాన్ రాష్ట్రం, నాగౌర్, దిడ్వానా, మౌలాసార్ గ్రామానికి చెందిన వికాస్ సోహు షాద్‌నగర్ పిఎస్ పరిధిలోని రాయకల్ టోల్‌గేట్ సమీపంలోని సంజు భాయ్ మార్వాడి దాబాలో కుకింగ్ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. బతుకు దెరువు కోసం 2019లో షాద్‌నగర్‌కు వచ్చిన నిందితుడు ముందుగా దాబాలో వాచ్‌మెన్‌గా పనిచేసేవాడు. వంట నేర్చుకున్న తర్వాత దాబాలో వంట వాడిగా పనిచేస్తున్నాడు. సులభంగా డబ్బులు సంపాదించాలని ప్లాన్ వేసిన నిందితుడు రాజస్థాన్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేసి ఇక్కడికి తీసుకుని వచ్చి విక్రయిస్తున్నాడు. తక్కువ ధరకు కొనుగోలు చేసి తీసుకుని వచ్చి ఇక్కడ ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. తనకు తెలిసిన వారికి మాత్రమే నిందితుడు డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. లారీ డ్రైవర్లు, స్థానికులకు ఎక్కువగా డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. నిందితుడు గతంలో కూడా గంజాయి తీసుకుని

మిగితా 2వ పేజీలో

## నేడు మిస్ వరల్డ్ ఫైనల్

**బలగం టీవి, హైదరాబాద్**




హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీలు తుది అంకానికి చేరుకున్నాయి. శనివారం సాయంత్రం 6.30 గంటల నుంచి హైటెక్స్‌లోని కన్వెన్షన్ సెంటర్‌లో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమం కోసం నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొంటున్న మహిళలు ట్రైటెండ్ హొటల్, హైటెక్స్‌లో ఫైనల్ కోసం రిహార్సల్స్ చేశారు. అంతకు ముందు మల్టీమీడియా ఛాలెంజ్ నిర్వహించారు. ఇందులో ఒక్కో ఖండం నుంచి ఒక్కరి చొప్పున నలుగురిని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ విజేతలుగా ప్రకటించింది. శనివారం జరిగే ఫైనల్‌కు 108 దేశాల అందాల భామలు హాజరై మొదట ఖండాల వారీగా ర్యాంప్ వాక్ చేస్తారు. వారిలో 40 మందిని నెక్స్ట్ రౌండ్‌కు వెళ్తారు. టాప్ 40 నుంచి తదుపరి రౌండుకు 20 మందిని, ఆ తర్వాత వారిలో 8 మందిని ఎంపిక చేస్తారు. ఇందులో ఒక్కో ఖండం నుంచి ఇద్దరేసి ఉంటారు. మహిళల సమకాలిక సమస్యలు, ఇతర అంశాలపై ప్రశ్నలు అడుగుతారు. ఇద్దరు పోటీదారుల్లో ఎవరు ఉత్తమంగా సమాధానం ఇచ్చారనేది అక్కడ ఉండే న్యాయనిర్ణేతలు నిర్ణయిస్తారు. అలా ఎనిమిది మంది నుంచి నలుగురిని ఎంపిక చేస్తారు. ప్రపంచ సుందరి అయితే ఏం చేస్తారు? అనే ఆఖరి ప్రశ్న అడుగుతారు. వారిచ్చే సమాధానం ఆధారంగా ప్రపంచ సుందరి ఎవరనేది నిర్ణయమవుతుంది. విజేతకు 2024 మిస్ వరల్డ్ క్రిస్టినా పిజ్కోవా అందాల కిరీటాన్ని ధరింపజేయడంతో వేడుక ముగుస్తుంది.

మిగితా 4వ పేజీలో

## గల్ఫ్ కార్మికులకు అండగా రేవంత్ రెడ్డి సర్కార్

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
-ఖతార్ లోని లేబర్ క్యాంప్ లను సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**బలగం టీవీ, వేములవాడ**



గల్ఫ్ కార్మికులకు రేవంత్ రెడ్డి సర్కార్ అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఖతార్ వెళ్లిన ప్రభుత్వ విప్ శుక్రవారం ఖతర్ లోని లేబర్ క్యాంప్ లను సందర్శిస్తూ లేబర్ల బాధలు, కష్టాలు తెలుసుకొని వారికి ఆత్మ స్థైర్యాన్ని, మనో నిబ్బారాన్ని నింపారు.ఈ సందర్బంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ గల్ఫ్ కార్మికుల తో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ లో మరణించిన కార్మిక కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్గ్రేసియా ఇస్తోందని, ప్రవాసి ప్రజావాణి, గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకులాల్లో ప్రాధాన్యత, గల్ఫ్ సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన గల్ఫ్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేసిందని అన్నారు. గల్ఫ్ లో పనిచేసే ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని తెలిపారు.. ఇంకా గల్ఫ్ కార్మికుల చేయాల్సిన విషయాలను రేవంత్ రెడ్డి తో మాట్లాడి గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ సమావేశం లో చర్చించి దాన్ని ప్రభుత్వ హయంలో అమలు చేసే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గుగ్గిళ్ళ రవి గౌడ్,గారు, టీపీసీసీ ఖతర్ కన్వీనర్ నిజామోద్దీన్ ఖాజా, తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ ఫౌండర్ మెంబర్లు శంకర్ గౌడ్, ఎల్లన్న తల్లపెల్లి, వెంకటేష్, ఎల్లన్న మండపెల్లి,గడ్డి రాజు,చింతకుంట మహేందర్ సౌదీ నుండి తెలు నరేష్,భూమేష్,నాగేష్, శేఖర్ పాల్గొన్నారు..



# మానవత్వం చాటిన మంత్రి సీతక్క

బలగం టీవీ, హైదరాబాద్

రాష్ట్ర మంత్రి సీతక్క తన మానవత్వాన్ని మరోసారి చాటుతూ, అత్యవసర పరిస్థితిలో ఉన్న ఒక వ్యక్తికి వెంటనే సహాయం చేశారు. పంజాగుట్ట ఫ్లైఓవర్ ఒక వాహనదారుడు ప్రయాణిస్తున్న సమయంలో అకస్మాత్తుగా మూర్ఛకు గురై కిందపడిపోయాడు. అదే సమయంలో అటుగా తన కాన్వాయ్‌లో వెళ్తున్న సీతక్క ఆ దృశ్యాన్ని గమనించారు. వెంటనే స్పందించిన ఆమె, తన వాహనాన్ని ఆపాలని చెప్పి వాహనం దిగి, ఆ వ్యక్తి వద్దకు చేరుకున్నారు. ఆ వ్యక్తి స్పృహలోకి రాకుండా ఉండడంతో, ఆయన చేతిలో తాళం చెవులు ఉంచి, తాను అక్కడే నిలిచి స్పృహలోకి వచ్చే వరకూ చూస్తూ ఉన్నారు. వెంటనే అతనికి వైద్య సహాయం అందించేందుకు సమీప ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. సాధారణంగా అధికారులు ఆదేశాలు ఇస్తే సరిపోతుంది, కానీ మంత్రి హెూదాలో ఉన్నప్పటికీ, సీతక్క స్వయంగా బాధితుడికి సహాయం చేయడాన్ని చూసిన వారంతా ఆమెపై ప్రశంసలు కురిపించారు.

# బీజేపీతో పొత్తుపెట్టుకున్న ఏ పార్టీ బాగుపడలేదు



- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

బలగం టీవీ, హైదరాబాద్

బీజేపీతో పొత్తుపెట్టుకున్న ఏ పార్టీ బాగుపడలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని, ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మారణహోమం సృష్టిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మునీర్ ప్రధాన పాత్ర పోషించారన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో బీజేపీ ప్రభుత్వం దేశంలో మారణకాండ సృష్టిస్తోందన్నారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో చనిపోతే మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పకుండా అంత్యక్రియలు సైతం ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. దళిత నాయకులపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని, మొన్న జరిగిన సరస్వతీ పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫొటో పెట్టలేదని అన్నారు. యాదగిరిగుట్టలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కింద కూర్చోబెట్టి సీఎం రేవంత్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి పైన కూర్చున్నారని తెలిపారు. తనకు అవమానం జరిగిందంటూ గడ్డం వంశీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ సమసమాజ నిర్మాణానికి వ్యతిరేకంగా పని చేస్తున్నాయని, దీన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు.

తాను కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ కావడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, కొత్త పార్టీ ఏర్పాటు చేయడం లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వం తప్ప మరేదీ తనకు అంగీకారం లేదని, పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. బీజేపీతో పొత్తు వ్యతిరేకిస్తూ, కేసీఆర్ కుటుంబం కంటే ప్రజలంటేనే ఎక్కువ అభిమానం ఉందని తెలిపారు.

భాగ్య రెడ్డి వర్మ, పీవీ నరసింహారావు వర్ధంతి కార్యక్రమాలను జాగృతి ఆధ్వర్యంలో చేశామని.. అప్పట్లో తెలంగాణ బొగ్గు గని సంఘంలో కొత్త నాయకత్వాన్ని వ్యతిరేకించారని చెప్పారు. యువతరానికి సింగరేణి జాగృతిలో అవకాశం కల్పించామని.. కేసీఆర్ దయవల్లనే సింగరేణి వారసత్వ ఉద్యోగాల్లో యువతకు ప్రాధాన్యత దక్కిందని తెలిపారు కవిత. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌కు నోటీస్ ఇస్తే బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఎందుకు స్పందించలేదని కవిత ప్రశ్నించారు. లేఖలో ప్రస్తావించిన అంశాలు ప్రజలు అనుకునేవేనని స్పష్టం చేశారు. బీజేపీ వైపు బీఆర్ఎస్ చూడొద్దన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలు బాగుపడలేదని చెప్పారు. బీజేపీలో బీఆర్ఎస్‌ను కలిపేస్తామని తాను జైల్లో ఉన్నప్పుడే చెప్పారని, అయితే విలీనాన్ని తాను ఒప్పుకోనని అప్పుడే చెప్పానన్నారు. కేసీఆర్‌కు కుటుంబం కంటే ప్రజలంటేనే మక్కువ అని చెప్పారు. లెటర్ రాయడంలో తన తప్పేం లేదన్నారు.

### రాజాసింగ్, కవిత వ్యాఖ్యలతో

# గుట్టు వీడిన బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం

- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

బలగం టీవీ, హైదరాబాద్

రాజాసింగ్, కవిత వ్యాఖ్యలతో ముడుపులు, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం గుట్టు వీడిందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మైత్రి గురించి కవిత చెప్పకనే చెబుతున్నారని అన్నారు. కేసీఆర్, కిషన్‌రెడ్డి కలవడం వల్లే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పరోక్షంగా చెబుతున్నారని అన్నారు. హరీష్‌రావుతో కలిసి ఈటల కేసీఆర్‌తో ఫోన్‌లో సంభాషించారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. కవిత లెటర్ లీక్ వెనక ఆమె ప్రమేయం లేదా కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉండవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు.

రాజాసింగ్ లేవనెత్తిన అంశాలకు జవాబు చెప్పకుండా రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం బీజేపీ నేతల చేతగానితనమని అన్నారు. సైనికులకు బాసటగా రాహుల్‌గాంధీ నిలిస్తే విమర్శలు చేయడం బీజేపీ నేతల దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. అపర ఖాళీ మాత ఇందిరా గాంధీ అని వాజ్‌పాయ్ కొనియాడిన విషయం కిషన్‌రెడ్డికి తెలవకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సరైన రీతిలో యుద్ధం చేయలేక



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రలోభానికి గురై వెనకడుగు వేశారని అన్నారు. పాకిస్థాన్‌పై భారతదేశం చేసిన యుద్ధం తీరు తెన్నుల గురించి తెలియాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఇందిరా గాంధీ హయాంలో జరిగిన యుద్ధం..మోదీ హయాంలో జరిగిన యుద్ధాన్ని పోలుస్తూ ఇందిరాగాంధీ హయాంలోని 90 వేల మంది సైనికులు ముక్కుకు నెలకి రాశారని చెప్పారు.

శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు. బీజేపీ నేతలు రాహుల్‌గాంధీపై అవాకులు చెవాకులు పేలుతున్నారు.. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. సైనికులకు బాసటగా రాహుల్‌గాంధీ నిలిస్తే విమర్శలు చేయడం బీజేపీ నేతల దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. భారతదేశ ప్రజలు అడుగుతున్నారు.. పాకిస్థాన్‌పై యుద్ధంలో సాధించింది ఏమిటి.. కోల్పోయింది ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. అపర ఖాళీ మాత ఇందిరాగాంధీ అని వాజ్‌పాయ్ కొనియాడిన విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తెలవక పోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

ఇందిరా గాంధీ హయాంలో వందల సర్జికల్ స్ట్రైక్స్ జరిగాయని గుర్తుచేశారు. సైనిక రహస్యాలను రాజకీయ స్వార్థం కోసం బీజేపీ వాడుకొని లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు మహేష్ కుమార్ గౌడ్.

బీఆర్ఎస్ మునిగిపోయిన నావ అని.. ఆ నావలో ఉన్న వస్తువులు(డబ్బుల) కోసం మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతోందని విమర్శలు చేశారు. తెలంగాణలో ఎనిమిది సీట్లు ఉన్న బీజేపీతో కలిస్తే బీఆర్ఎస్ ఎనిమిది స్థానాలకు పరిమితమవుతుందని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలపై సమాధానం చెప్పే దమ్ము కిషన్‌రెడ్డికి ఉందా అని సవాల్ విసిరారు. బీజేపీ నేతలు ముందుగా వారి ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలకి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు మహేష్ కుమార్ గౌడ్.

కవిత, రాజాసింగ్ వ్యాఖ్యలను పోల్చి చూస్తే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తథ్యమని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వాటాల కోసం పంచాయితీ మొదలైందని అన్నారు. నోటీసులు రాగానే కేసీఆర్, ఈటల రాజేందర్‌కి పాత బంధం మళ్లీ చిగురుచ్చిందని ఎద్దేవా చేశారు. కులసర్వే బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తోందని ఉద్ఘాటించారు. కాళేశ్వరం విషయంలో నోటీసులు రాగానే ...శామీర్‌పేటలోని ఓ ఫాంహౌస్‌లో మాజీ మంత్రి హరీష్‌రావుతో ఈటల రాజేందర్ సమావేశం అయ్యారని ఆరోపించారు మహేష్ కుమార్ గౌడ్.

# పంజాబ్‌లో బాణసంచా కర్మాగారంలో పేలుడు

- ఐదుగురు మృతి

బలగం టీవీ, హైదరాబాద్

పంజాబ్‌లోని శ్రీ ముక్త్‌సర్ సాహిబ్ జిల్లాలోని లాంబిలోని ఒక గ్రామం సమీపంలో ఉన్న బాణసంచా తయారీ, ప్యాకేజింగ్ యూనిట్‌లో జరిగిన పేలుడులో ఐదుగురు మరణించగా, 30 మంది గాయపడ్డారని పోలీసులు శుక్రవారం తెలిపారు. ఈ ఘటన అర్ధరాత్రి ఒంటి గంటకు జరిగిందని వారు తెలిపారు. పంజాబ్‌హర్యానా సరిహద్దులోని శ్రీ ముక్త్‌సర్ సాహిబ్‌లోని సింఘేవాలాకోట్లి రోడ్డులో ఉన్న రెండు అంతస్తుల ఫ్యాక్టరీ యూనిట్‌లో పేలుడు సంభవించిందని లంబి డీఎస్పీ జస్పాల్ సింగ్ ఫోన్‌లో తెలిపారు. ఆ యూనిట్‌లో 4050 మంది వలస కార్మికులు పనిచేస్తున్నారని, వారంతా ఆ ప్రాంగణంలో నిద్రిస్తుడగా పేలుడు సంభవించిందని, గాయపడిన వారిని ఎయిమ్స్ బతిండా సహా ఆసుపత్రులకు తరలించామని, వారిలో ఎక్కువ మంది ప్రమాదం నుంచి బయటపడినట్లు డీఎస్పీ తెలిపారు. పేలుడు వెనుక గల కారణం ఇంకా దర్యాప్తులో తేలాల్సి ఉందన్నారు.

# గొలుసుకట్టు చెరువులతోనే వరదను ఎదుర్కోగలం

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలో ఉన్న చెరువులు ఎంత నీటిని నిలువరిస్తాయో అంచనా వేయవచ్చునని అన్నారు. ఈ క్రమంలోనే నగరంలో చెరువుల పరిరక్షణకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చెరువుల ఎఫ్‌టీఎల్ హద్దులను నిర్ధారించడానికి పెద్దయెత్తున కసరత్తు చేస్తున్నామన్నారు. చెరువుల్లో పూడుకుపోయిన మట్టిని తొలగించి చెరువుల లోతును పెంచేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలో మొదటి, రెండో తరగతి (పిల్ల కాలువలు) కనుమరుగయ్యాయని మిగిలిన 3, 4 స్థాయి వరద కాలువలు కూడా ఎక్కడికక్కడ కబ్జాలకు గురి అయి కుంచించుకు పోయాయన్నారు. బెంగళూరు వరదలను దృష్టిలో పెట్టుకుని అక్కడి కాలువల కబ్జాలను తొలగించా లని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మనం కూడా అప్రమత్తం కావాల్సినవసరం ఉందని అందుకే గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తోందన్నారు. హైడ్రా ఈ దిశగా చేస్తున్న కార్యక్రమాలకు నగర ప్రజలు సహకరించాలని కోరారు.

# జీడిమెట్లలో రూ.150 కోట్ల మోసం

బలగం టీవీ, హైదరాబాద్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మరో భారీ స్కాం బయట పడింది. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో రూ.150 కోట్లు కొల్లగొట్టారు ఆక్రమార్కులు. వివరాల్లోకెళ్తే.. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ గణేష్ నగర్‌లో "ది పెంగ్విన్ సెక్యూరిటీస్" అనే సంస్థను ఏర్పాటు చేశారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు అంటూ ఇన్వెస్టర్స్ నుంచి దాదాపు రూ.150 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టించుకున్నారు. వీరిని నమ్మి రూ.లక్ష నుంచి కోటి వరకు బాండ్ల రూపంలో 1500 మంది వరకు ఈ సంస్థలో పెట్టుబడి పెట్టారు. గత కొంతకాలంగా సంస్థ ఆఫీసుకు తాళం వేసి ఉండగా.. ఫోన్లకు కూడా ఎవరూ స్పందించక పోవడంతో తాము నిండా మునిగినట్టు గ్రహించి బాధితులు లబో దిబో అన్నారు. పెద్ద ఎత్తున శుక్రవారం వెళ్లి సాయంత్రం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను త్వరలోనే పట్టుకొని న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

# మూడు రోజుల పాటు వర్షాలు

బలగం టీవీ, హైదరాబాద్

రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. శనివారం ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఈదురు గాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం సైతం రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# షాద్‌నగర్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి జడ్చర్ల లో విక్రయిస్తుండగా 2022లో పోలీసులు అరెస్టు చేశారు. 25గ్రాములను రూ.300లకు కొనుగోలు చేసి రూ.500లకు గ్రాము విక్రయించేవాడు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గణపత్ నుంచి ఓపియం, 10 గ్రాములు ఓపియం కొనుగోలు చేసి రూ.2,000లకు, గ్రాము హెరాయిన్‌ను రూ.12,000లకు కొనుగోలు చేసి రూ.15,000లకు విక్రయించేవాడు.

ఏప్రిల్28, 2025లో దాబా యజమాని మృతి చెందడంతో అప్పటి నుంచి వికాస్ సోహు దాబాను నడిపిస్తున్నాడు. అందులోనే డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నిందితుడిపై నిఘా పెట్టి డ్రగ్స్ విక్రయిస్తుండగా పట్టుకున్నారు. శంషాబాద్ డిసిపి రాజేష్, మాదాపూర్ ఎస్ఓటి డిసిపి శోభన్‌కుమార్, ఎడిసిపి శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు సంజయ్, విజయ్ తదితరులు పట్టుకున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝులి**



**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల**

ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించాలని, అవసరమైన వైద్యుల, టెక్నిషియన్స్ తాత్కాలిక ప్రాతిపదికన ఎక్కువ వేతనం అందించి నియమించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో 2డి -ఎకో పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు అందుబాటులో పెట్టామని, వీటిని మరింత విస్తృతంగా వినియోగించాలని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ లో అన్ని రకాల పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, శాంపిల్స్ సేకరణ, రిపోర్ట్ వేగంగా అందించాలని అన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఇతర ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న స్టాఫ్ అవసరం మేరకు డిప్యూటేషన్ చేయాలని అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి కలెక్టర్ సమీక్షించి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. బయో మెడికల్ వేస్ట్ డిస్పోజల్ నిబంధనల ప్రకారం రెగ్యులర్ గా జరగాలని అన్నారు. సదెరం క్యాంపు పెండింగ్ ఉంచకుండా ఎప్పటి కప్పుడు క్యాంపులు నిర్వసించి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు జారీ చేయాలని అన్నారు. వేములవాడ ఆసుపత్రిలో మోకాల ఆపరేషన్ విజయవంతంగా జరుగుతు న్నాయని, అదే విధంగా సిరిసిల్ల ఆసుపత్రిలో కూడా ఇటువంటి ఆపరేషన్ జరగాలని అన్నారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వారికి పరీక్షల నిర్వహణ చర్యలు తీసుకోవాలని అన్నారు. టి.బి వ్యాధి గ్రస్తులకు అవసరమైన చికిత్స పక్కాగా అందాలని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. లక్ష్మీనారా యణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. లక్ష్మీనారా యణ , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణ నిర్మూలించడం అందరి బాధ్యత



**బలగం టీవీ, సిరిసిల్ల**

మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని రాజన్న సిరిసిల్ల జిల్లా జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ పద్మజా,శైలజా , పద్మజలు అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మరియు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో గీతానగర్ ఉన్నత పాఠశాల లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కోఆర్డినేటర్ లు శైలజా, పద్మజ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య అని అన్నారు.దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువ గా గురి అవుతున్నారని అన్నారు. సమాజంలో ప్రజలతో మరియు విద్యార్థులతో సన్నిహితంగా ఉండి గమనించి వారికి అవగాహనా కల్పించాలి, ముఖ్యంగా పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్స్ లో వారికి అవగాహనా కల్పించాలని అన్నారు. సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జటిలమైన సమస్య కాబట్టి పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలి అని అన్నారు.

ప్రాజెక్ట్ మేనేజర్ బలరామ కృష్ణ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించు కోవచ్చు, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీని బారిన పడుతున్నారని అన్నారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 30 వేల మంది అమ్మాయిలను మహిళలను కాపాడడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అనవసరం అయినా అప్స్ ద్వారా పర్సనల్ ఫొటోస్ వీడియోస్ పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజ్వల సిబ్బంది అసిస్టెంట్ కోఆర్డినేటర్ అంబర్ సింగ్,మరియు టీచర్ల పాల్గొన్నారు.




# సంతాన సాఫల్య శిబిరానికి విశేష స్పందన

**-తారకరామా మరియు ఫెర్టి9 హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య శిబిరం**

**బలగం టీవీ, సిరిసిల్ల**

తారకరామ మల్టీ స్పెషాలిటీ మరియు ఫెర్టి9 (కరీంనగర్) ఆసుపత్రుల ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్ల లో పట్టణంలో ఉచిత మెగా సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహించగా, శిబిరంలో దాదాపు 200 మంది పైగా సంతాన%శీ% లేని దంపతులు ఈ మెగా వైద్య శిబిరంలో వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వైద్య బృందం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సంతానం లేని దంపతులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామని, స్కానింగ్ అవసరమైన వారికి ఫెర్టి9 కరీంనగర్ బ్రాంచ్ లో ఉచితంగా పరీక్షలు చేయబడుతాయని ని తెలిపారు. ఈ శిబిరంలో ఐదుగురు డాక్టర్ల బృందం మరియు తారక రామ హాస్పిటల్ యాజమాన్యం దొంతుల రమేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**బలగం టీవీ, వేములవాడ**

వరికి మరియు14 రకాల వాణిజ్య పంటలకు మద్దతు ధర పెంచినందుకు శుక్రవారం వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ చౌరస్తా వద్ద మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు,ఏరెడ్డి రాజిరెడ్డి,గొనె భాస్కర్,చంద్రగిరి ప్రశాంత్,నర్సింగోజు శంకర్, ఎరుగోక్కుల రమేష్, కొమ్మన్నబోయిన సంతోష్ యాదవ్,చల్ల నర్సయ్య, జింక శ్రీనివాస్,బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చొక్కాల మధు, కొలనూరి సంజీవ్ రెడ్డి,నాంపల్లి అరవింద్,బూర శేఖర్, రెడ్డవేని రాజు, నాగుల సురేష్,ఎర్రం లక్ష్మీ నర్సు, ముడికే రాములు, పోచంపల్లి భాను, బొల్లు తిరుపతి, సోలంకి అరవింద్,గాండ్ల తిరుపతి, బాలకృష్ణ,కంసాని రాము, పండుగ దేవరాజు, గడ్డి ప్రశాంత్, చొక్కాల ప్రశాంత్, గొడుగు మహేష్,ముడికే శ్రీనివాస్,పోతర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు



# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**బలగం టీవీ, వేములవాడ**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామివారి క్షేత్రానికి భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు శుక్రవారం భారీ సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు.భక్తులు కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకొని, ధర్మగుండంలో స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి కోడె మొక్కులను కుటుంబ సమేతంగా చెల్లించుకున్నారు.. కల్యాణకట్ట, ధర్మగుండం, ఆలయ పరిసరాలు, వివిధ క్యూలైన్లు, ప్రాంగణం, ప్రసాదాల విక్రయ కేంద్రాలు భక్తులతో కిక్కి రిసిపోయాయి.



# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు...

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జూన్ 2న నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పరేడ్ గ్రౌండ్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి జెండా ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు. వేడుకల వద్ద వైద్య బృందాలచే వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని, వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు కలెక్టరేట్ ఏ ఓ రామ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఖతార్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం..

**బలగం టీవీ, సిరిసిల్ల**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఖతార్ లో తెలంగాణ గల్ఫ్ సమితి(ఇండియన్ కమ్యూనిటీ బెనోవేలెంట్ ఫోరం) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనేందుకు ఖతార్ వెళ్లిన వేములవాడ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ వెంట గల్ఫ్ కార్మిక సంఘ నేతలు గుగ్గిళ్ల రవిగౌడ్, నరేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# క్వాలిఫయర్-2కు ముంబై ఇండియన్స్

- 20 పరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై గెలుపు
- టోర్నీ నుంచి గుజరాత్ నిష్క్రమణ

బలగం టీవీ, హైదరాబాద్
ఐపీఎల్ 2025 సీజన్‌లో హోరాహోరీగా జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ జట్టు గుజరాత్ టైటాన్స్‌పై 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్ పోరాడినప్పటికీ, 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 208 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ గెలుపుతో ముంబై ఇండియన్స్ క్వాలిఫయర్-2లో పంజాబ్ కింగ్స్‌తో ఆడనుండగా.. గుజరాత్ టైటాన్స్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.
శుక్రవారం ముల్లాన్‌పూర్ వేదికగా ఉత్కంఠగా సాగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(50 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లతో 81) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగగా.. జానీ బెయిర్ స్టో(22 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 47), సూర్యకుమార్ యాదవ్(20 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లతో 33), హార్దిక్ పాండ్యా(9 బంతుల్లో 3 సిక్స్‌లతో 22 నాటౌట్) వేగంగా పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(2/53), సాయి కిషోర్(2/42) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(1/37) ఓ వికెట్ పడగొట్టాడు.
229 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 208 పరుగులే చేసి ఓటమిపాలైంది. సాయి సుదర్శన్(49 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 80), వాషింగ్టన్ సుందర్(24 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 48) పోరాడినా ఫలితం లేకపోయింది. ముంబై ఇండియన్స్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్(2/56) రెండు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా, రిచర్డ్ గ్లీసన్, మిచెల్ సాంట్నర్, అశ్వని కుమార్ తలో వికెట్ తీశారు. బుమ్రా తన 4 ఓవర్లలో కేవలం 27 పరుగులిచ్చి ఒక వికెట్ తీయడం విశేషం.
ఈ విజయంతో ముంబై ఇండియన్స్ టోర్నమెంట్‌లో ముందంజ వేయగా, గుజరాత్ టైటాన్స్ ప్రస్థానం ముగిసింది. ఇక, జూన్ 1న జరిగే క్వాలిఫయర్-2 మ్యాచ్ లో ముంబై ఇండియన్స్... పంజాబ్ కింగ్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ లో గెలిచిన జట్టు జూన్ 3న జరిగే ఫైనల్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు టీమ్ తో ఢీకొంటుంది.




# వైభవ్ సూర్యవంశీని కలిసిన ప్రధాని మోడీ



బలగం టీవీ, హైదరాబాద్
ఐపీఎల్‌లో సంచలనం సృష్టించిన 14 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ ప్రధాని మోదీ కలుసుకున్నారు. బీహార్ పర్యటనలో ఉన్న మోదీ.. పాట్నా విమానాశ్రయంలో వైభవ్‌ను కలుసుకున్నారు. వైభవ్ పేరెంట్స్ కూడా మోడీని కలిశారు. ప్రధాని మోడీని కలిసిన సమయంలో.. ఆయన పాదాలను తాకి ఆశీర్వాదం తీసుకున్నాడు వైభవ్. యంగ్ క్రికెటర్‌ను కలిసిన విషయాన్ని ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. యువ సంచలన క్రికెటర్, అతని కుటుంబాన్ని పాట్నా ఎయిర్‌పోర్టులో కలుసుకున్నట్లు ఆ పోస్టులో రాశారు. వైభవ్ క్రికెట్ నైపుణ్యాన్ని యావత్ దేశం కీర్తిస్తున్నదని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నట్లు మోదీ తెలిపారు. ఐపీఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన వైభవ్ సూర్యవంశీ మొత్తం 252 రన్స్ స్కోర్ చేశాడు. అయితే జైపూర్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సూర్యవంశీ వీర ప్రతాపం చూపించి కేవలం 35 బంతుల్లో సెంచరీ కొట్టిన విషయం తెలిసిందే.

# ఇంగ్లండ్‌కు కేఎల్ రాహుల్..!

**భారత్-ఎ తరపున రెండో అనధికారిక టెస్ట్ ఆడేందుకు..**



బలగం టీవీ, హైదరాబాద్
ఐపీఎల్‌లో తన జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించిన తర్వాత ఖాళీగా ఉన్న ఢిల్లీ ఆటగాడు కేఎల్ రాహుల్ బీసీసీఐని ఓ విషయం కోసం అభ్యర్థించినట్లు తెలుస్తుంది. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన, ప్రస్తుతం భారత్‌లోనే ఉన్న రాహుల్ ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగే రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్ కోసం తనను ఎంపిక చేయాలని బీసీసీఐని కోరాడట. ప్రస్తుతం భారత్‌లో వాతావరణ పరిస్థితులు ప్రాక్టీస్‌కు అనుకూలంగా లేకపోవడంతో (వర్షాలు) లయన్స్‌తో టెస్ట్ మ్యాచ్ తన ప్రాక్టీస్‌కు ఉపయోగపడుతుందని రాహుల్ భావిస్తున్నాడట. ఇందుకే తనను లయన్స్‌తో రెండో టెస్ట్ మ్యాచ్‌కు ఎంపిక చేయాలని బీసీసీఐని కోరాడట. ఈ విషయంపై స్పందించిన అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ రాహుల్‌కు రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్ ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. రాహుల్‌ను సోమవారం (జూన్ 2) లండన్‌కు బయల్దేరాల్సిందిగా ఆదేశించిందట.
జాతీయ జట్టు తరపున రాణించేందుకు రాహుల్ బీసీసీఐకి చేసిన విన్నపం గురించి తెలిసి భారత క్రికెట్ అభిమానులు ఫిదా అవుతున్నారు. రాహుల్ కమిట్‌మెంట్‌కు సలాం కొడుతున్నారు. స్టార్‌డమ్ ఉన్న ఇతర ఆటగాళ్లు ఖాళీ దొరికితే ఫ్యామిలీతో ఎంజాయ్ చేయాలని చూస్తారు. రాహుల్ మాత్రం తన దేశం తరపున రాణించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాడంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇంగ్లండ్ లయన్స్‌తో రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్ జూన్ 6 నుంచి నార్తంప్టన్ వేదికగా జరుగనుంది.

# నేడు మిస్ వరల్డ్ ఫైనల్

(మొదటి పేజీ తరువాయి)
మిస్ వరల్డ్ ఫైనల్స్ కోసం ప్రధాన వేదికను అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందుకోసం విదేశాల నుంచి వచ్చిన నిపుణులైన డిజైనర్లు అహోరాత్రులు శ్రమిస్తున్నారు. ఈ వేడుకల్లో బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండేజ్, ఇషాన్ ఖట్టర్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించనున్నారు.

**న్యాయనిర్ణేతలుగా ప్రముఖులు**

ఈ ప్రతిష్ఠాత్మక పోటీలకు న్యాయనిర్ణేతలుగా ప్రముఖ నటుడు సోనూ సూద్, మేఘా ఇంజినీరింగ్ గ్రూప్ డైరెక్టర్ సుధారెడ్డి, 2017 మిస్ వరల్డ్ విజేత మానుషి చిల్లర్ వ్యవహరించనున్నారు. సేవా కార్యక్రమాలతో విశేష గుర్తింపు పొందిన సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ సంస్థ ఈ ఏడాది మానవతావాది (హ్యుమానిటేరియన్) పురస్కారాన్ని అందించనుంది. ప్రతి ఏటా ఇచ్చే ఈ అవార్డును ఈసారి సోనూ సూద్ అందుకోనుండటం విశేషం.
రెండు రోజుల క్రితం నిర్వహించిన "మల్టీమీడియా ఛాలెంజ్" పోటీల విజేతలను మిస్ వరల్డ్ సంస్థ గురువారం రాత్రి ప్రకటించింది. ఈ ఛాలెంజ్‌లో నాలుగు ఖండాల నుంచి నలుగురు సుందరీమణులు విజేతలుగా నిలిచారు. ఆసియా-ఓషియానియా నుంచి థాయ్‌లాండ్, యూరప్ నుంచి మాంటెనెగ్రో, ఆఫ్రికా నుంచి కామెరూన్, అమెరికా-కరేబియన్ దీవుల నుంచి డొమినికన్ రిపబ్లిక్ దేశాల ప్రతినిధులు గెలుపొందారు. ఈ విజయంతో వీరంతా ఫైనల్స్‌లో టాప్-40 జాబితాలో తమ స్థానాన్ని ఖాయం చేసుకున్నారు. శనివారం జరిగే తుది పోటీల్లో ప్రపంచ సుందరి కిరీటాన్ని ఎవరు దక్కించుకుంటారోనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.
మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ మే 31, 2025 అంటే శనివారం రోజున హైటెక్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుంది. మధ్యాహ్నం 1గంటకు ఈవెంట్ స్టార్ట్ కానుంది. టీవీలో లైవ్ అందుబాటులో ఉంది కాబట్టి.. ఈవెంట్‌ను చూడాలనుకుంటే స్థానికంగా ప్రసారమయ్యే చానల్స్‌లో చూడవచ్చు. లేదంటే www.watchmissworld.com వెబ్‌సైట్ ద్వారా వీక్షించవచ్చు. ఇండియాలో ఈ ఈవెంట్‌ని చూడాలనుకునేవారు SonyLIVలో చూడొచ్చు.

# 2023 ఉత్తమ చిత్రంగా 'బలగం'

- గత పదేళ్ల (2014-2023) ఉత్తమ చిత్రాల జాబితా విడుదల
- ఏడాదికి మూడు చిత్రాలు ఎంపిక

బలగం టీవీ, హైదరాబాద్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులు'లో, గత పదేళ్లగా (2014-2023) ఉత్తమ చిత్రాలుగా నిలిచిన సినిమాల జాబితాను విడుదల చేశారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, ప్రముఖ సినీనటుడు, జ్యూరీ చైర్మెన్ మురళీమోహన్ ప్రెస్‌మీట్ నిర్వహించి ఈ జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉత్తమ సినిమాలకు అవార్డులు ఇవ్వాలని నిర్ణయించి, గద్దర్ పేరుతో అవార్డులు ఏర్పాటు చేయడం సంతోషకరమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మురళీమోహన్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి చైర్మన్ గా 2014 నుంచి 2023 వరకు ఏడాదికి ఒక ఉత్తమ చిత్రాన్ని ఎంపిక చేశామని జ్యూరీ సభ్యులు తెలిపారు. 2024 ఏడాదికి సంబంధించిన అవార్డులను ఈ కమిటీ గురువారమే ప్రకటించగా.. మిగతా పదేళ్లకు సంబంధించిన అవార్డులను శుక్రవారం ప్రకటించింది.

2014
%ఉత్తమ చిత్రం: రన్ రాజా రన్
రెండో ఉత్తమ చిత్రం: పాఠశాల
మూడో ఉత్తమ చిత్రం: అల్లుడు శ్రీను
2015
ఉత్తమ చిత్రం: రుద్రమదేవి
రెండో ఉత్తమ చిత్రం: కంచె
మూడో ఉత్తమ చిత్రం: శ్రీమంతుడు
2016
ఉత్తమ చిత్రం: శతమానం భవతి
రెండో ఉత్తమ చిత్రం: పెళ్లి చూపులు
మూడో ఉత్తమ చిత్రం: జనతా గ్యారేజ్
2017
ఉత్తమ చిత్రం: బాహుబలి 2
రెండో ఉత్తమ చిత్రం: ఫిదా
మూడో ఉత్తమ చిత్రం: ఘాజి
2018
ఉత్తమ చిత్రం: మహానటి
రెండో ఉత్తమ చిత్రం: రంగస్థలం
మూడో ఉత్తమ చిత్రం: కేరాఫ్ కంచరపాలెం
2019
ఉత్తమ చిత్రం: మహర్షి
రెండో ఉత్తమ చిత్రం: జెర్సీ
మూడో ఉత్తమ చిత్రం: మల్లేశం
2020
ఉత్తమ చిత్రం: అల వైకుంఠపురములో..
రెండో ఉత్తమ చిత్రం: కలర్ ఫోటో
మూడో ఉత్తమ చిత్రం: మిడిల్ క్లాస్ మెలోడీస్
2021
ఉత్తమ చిత్రం: ఆర్ఆర్ఆర్
రెండో ఉత్తమ చిత్రం: అఖండ
మూడో ఉత్తమ చిత్రం: ఉప్పెన
2022
ఉత్తమ చిత్రం: సీతారామం
రెండో ఉత్తమ చిత్రం: కార్తికేయ 2
మూడో ఉత్తమ చిత్రం: మేజర్
2023
ఉత్తమ చిత్రం: బలగం
రెండో ఉత్తమ చిత్రం: హనుమాన్
మూడో ఉత్తమ చిత్రం: భగవంత్ కేసరి

**స్పెషల్ జ్యూరీ అవార్డ్స్**

ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణ
కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ
పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు: మణిరత్నం
బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్
నాగిరెడ్డి - చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు
రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్

# తప్పు చేస్తేనే క్షమాపణలు చెబుతాను..

- నటుడు కమల్ హాసన్



బలగం టీవీ, హైదరాబాద్
తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలకు గానూ ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలంటే డిమాండ్లు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజా వివాదంపై కమల్ హాసన్ స్పందించారు. ఈ విషయంలో క్షమాపణలు చెప్పేందుకు ఆయన నిరాకరించారు. తప్పు చేసి ఉంటేనే క్షమాపణలు చెప్తానని స్పష్టం చేశారు. 'నేను తప్పు చేస్తే క్షమాపణలు చెప్తాను. లేదంటే చెప్పను. ఇది నా శైలి. ఈ విషయంలో ప్రజలు జోక్యం చేసుకోవద్దు' అంటూ చెప్పుకొచ్చారు. భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం అని తాను చట్టం, న్యాయాన్ని నమ్ముతానని వ్యాఖ్యానించారు.